# త్రిపేటకాలు

## 1

యేమి వ్రాస్తున్నావు? అనడిగింది సుజాత. ఆమె అప్పుడే లోపలికొచ్చింది, అడుగుల చప్పుడు వినబడనట్టు తదేకంగా తలొంచుకుని వ్రాస్తూనే వున్నది సహాధ్యాయి నందిని,

తలెత్తకుండానే జవాబిచ్చింది నందిని,

కూచో సుజాతా యేమి వ్రాస్తున్నానా? త్రిపెటకాలని కథ వ్రాస్తున్నా.

త్రిపిటకాలు తెలుసు నీకూ? అందులో యేదివ్రాస్తున్నావు?

తలెత్తకుండానే అడిగింది నందిని, యెందులో? వినయ పిటకమూ, సుత్తపిటకమూ, అభిదమ్మపిటకమూ. యేదియెత్తుకున్నావూ?

అవినాకు తెలియదే వినను గూడా లేదు.

లలితవిస్తరమూ, మహవగ్గ అని గూడావున్నాయి అవి గూడా వినలేదా?

వుండి వుండవచ్చు గానీ నేను వినలేదు నువ్వు సరిగా వినలేదు. నువ్వన్నట్లు పిటకాలు కాదోయీ పెటకాలు వుమన్ అంటే స్త్రీ విమెన్ అంటే స్త్రీలూ అలా వుచ్చారణలో తేడాలున్నాయి అని సవరించింది నందిని

సుజాత మెత్తలున్న సోఫాలో స్థిరపడింది. పైన సీలింగ్ ఫాన్ తిరుగుతున్నది నందిని లేచివెళ్లి ఫ్రిజ్ తీసి చల్లనిడ్రింకు తెచ్చి యెదురుగా బల్లమీదుంచింది సాయంత్రం ఆరు అయినా

యింకా వాతావరణంలో వేడితగ్గలేదు. చెమటలుగూడా పట్టుతున్నాయి సుజాత డ్రింక్ సిప్ చేస్తున్నది,

పెటకము అని అందామనుకున్నా త్రి పెటకములు అని యెలా అంటావు దుష్టసమాసం గదూ? మూడు పెటకాలు అనాలేమో టైటిల్ పేరు.

యెట్లా అవుతుందీ అంటూ తానూ వెళ్లి చల్లనిపానీయం గ్లాసులో పోసి తెచ్చుకున్నదిలైటువేసి కూచున్నది పేపర్ వెయిట్‌కిందనున్న చిత్తుప్రతి కాగితాలు యెగురుతున్నాయి.

త్రి అనేది సంస్కృతం ఇంగ్లీషులోనూ వాడతారు త్రిరూపీస్ అనటంలేదూ అలెగ్జాండర్ డ్యూమాస్ ఫ్రెంచ్ భాషలో త్రి మస్కటీర్స్ అనే టైటిల్‌తో నవల వ్రాశాడు దాన్ని యింగ్లీషులోకి అనువదించారు. త్రి అనేది యింగ్లీష్ అనుకుందామ టే. రూపయా అనేది హి దీ హైదరల్లీగాబోలు నెలజీతాలు వెండినాణేల రూపంలో సిపాహీలకి భత్యం కిందయివ్వటం యేర్పాటు చేశాడు అని చదివినట్టు గుర్తు కాగజ్ వూర్దూపదం అయితే కాగితము తెలుగులోకి పదంగావస్తే తెల్లకాగితము, పలిపిరికాగితము అలావాడుకలోకి వస్తే యిలాగూ వాడుకో వచ్చు అంటున్నాది.

నందిని వాదన వింటూనే డ్రింక్ తాగుతూనే లేచింది సుజాత ఆమె వర్ణభేదం లేదనిమెచ్చి బౌద్ధం అవలంబించింది. బౌద్ధం ఉత్తరానపుట్టి దక్షిణంవరకు యెలా వ్యాపించిందీ శ్రీలంకలోకిగూడా యెలా చొచ్చుకుపోయిందీ పరిశోధనచేస్తు

న్నది కథానిక మొదటిపుట పేపర్‌వెయిట్ కిందనించి మెల్లిగా తీసి చదివింది,

సేతురామయ్య రఘుపతమ్మ తమ్ముడు కీచకుడల్లే అప్పాబావా యింట్లో చేరి మేస్తూ నిప్పరాజేసి పొగబెట్టి పోతూ వుంటాడు మళ్లారాకమానడు.

రఘుపతమ్మ చల్లచిలుకుతున్నది పొడగరి పసిమి పెద్ద కొప్పు కప్పమూపొడుగే వారికి నాలుగావులున్నాయి. పాడి పంటలే భాగ్యమనుకుంటుంది ఒక్కడే తమ్ముడు, గారాబం చేసింది తల్లిదండ్రులు పోతూ తమ్ముడిని అప్పగించి కనిబెట్టి వుండు రఘుపతీ! తుంటరివాడు కంట్రోలు చేయి ఆస్తి భద్రం అని కళ్లుమూశారు.

సేతురామయ్యవూరు అక్కవూరికి దగ్గరే అయిదుమైళ్ల దూరమేవస్తూపోతూవుంటాడుఇప్పుడు వచ్చి తానే పీటతెచ్చుకుని వేసుక్కూచున్నాడు

నీకొడుకు, సిగ్గూ లజ్జాలేని పిల్లను వెంటేసుకు తిరుగుతున్నాడు అక్కా! దాన్ని పెళ్లాడుతాడేమో నేను నీకొడుక్కు దివ్యమైనసంబంధం సెటిల్‌చేశాను. తల్లిభూములు పిల్లకేచెందుతాయి. పిల్లయెర్రనియెరుపు మాణిక్యమే అనుకో హోమ్ సైన్సెస్ బియస్సీ చదువుతున్నాది రకరకాల వంటలు, కుట్లు, పెయింట్ వేయటం చేసి చూపు తు టీ వీడియోపిల్మ్‌తీసి, దూరదర్శిని మీద చూపుతున్నారు. కొలతలు కరెక్టుగా చెపుతుంది డబ్బుచెల్లిస్తారు, ఈ యేటితో చదువైపోతుంది. డిగ్రీ చేతికొస్తుంది నీమరదలు రత్తమ్మ పెద్దప్ప సీతమ్మ చివరికూతురే

అది పట్నంలోవున్నారు. సంబంధాలు చూడమంటే నీ కొడుకు తగిన వరుడని వివరాలు చెప్పి ముఖచిత్రం జాతక చక్రం గూడా యిచ్చి వచ్చా పిల్లవంటిమీద బంగారం లక్షవిలువ వరకూ పెడతారు. పిల్లనిగర్వి, ఆపేక్ష తెలుసు.

ఆ నిర్భాగ్యురాలితో యేమిచూసి బుజాలమీదెక్కించుకుని తిరుగుతున్నాడో నీకొడుకు రాధామాధవుడు నాకు తెలియదు. నువెళ్ళి మందలించిరావాలి వీలైతే ఆస్నేహం ఆపేయించాలి చేతులుకాలాక ఆకులు పట్టుకునేవు లాభముండదు ఆరాధ అనే పిల్ల తల్లికి మంచిపేరు లేదు నీమరదలుకి దూరపు బంధునామె కూతుర్ని కంట్రోల్ చేయలేదు ఊరినిండా అప్పులున్నా యామెకి కూతురు రాధ డబ్బుతెచ్చి చేతులోపెడితే యెక్కడిది అడక్కపోగా ముఖమంతచేసుకుని ముద్దులాడుతుంది. అన్నట్టు రాధ టీచర్‌ట్రెయినింగ్ అవుతున్నది అదికాకపోతే నర్సు ట్రయినింగేమో నేను కనుక్కొని నీకు నిజం తెలియజేస్తా అదేం సంబంధం? ఓవిటీ ముందు దీపంలాగా నీకొడుకుముందా పిల్ల వెలవెలపోతున్నది. చౌకదుస్తులు పంజాబీగానూ లాగూ నకలు నగలూ టక్కరి అనిపేరు బడింది అప్పుల్లో పీకల వరకు దిగబడిందా నీకు వియ్యపరాలూ? నర్సుకోడలా? అని గావంచా దులుపు కుంటూలేచాడు.

ఉండుసీతూ! వెన్నబడి-దీ ఫలహారం కాఫీకానిచ్చి పోదువుగాని నాకొడుకు రాధామాధవుడు మనకు చెప్పకుండా యెందుకుచేసుకుంటాడూదాన్ని యెలాచేసుకుంటాడూ? అని తాడు తీసి కవ్వం కుండకానిచ్చి వెళ్ళింది.

తమ్ముడు కాళ్లూ చేతులూ కడుక్కువచ్చాడు.

యెండు విస్తరి పెద్దది వేసింది నీళ్ళుచల్లి నాలుగు యిడ్లీలూ ఉప్మాముద్దా, లడ్డూ ఒకటీ, అరిశ ఒకటీ మినపసున్ని వుండా వుంచింది విస్తట్లో పేరిన నేయి యిడ్లీల మీద వేసింది గ్లాసుతో వేడికాఫీ నుంచి నీళ్ళగ్లాసుంచింది.

నేలమీదకూచుని కాళ్లుజాపి, కవ్వం అందుకుని, వెన్న తీసిగిన్నెలో వుంచుతున్నది. నిమ్మకాయంత వెన్న ముద్ద తమ్ముడివిస్తట్లో ఉంచింది.

నేనివాళ మధ్యాన్నం రైలుకు వెళ్ళి వాడి సంగతి తేలుస్తా. వాడు పెద్దచదువు చదివి పెద్దఉద్యోగి అయిగొప్పింటి అల్లుడుగావాలని పథకంవేస్తె, దాన్నెట్లా చేసుకోగలదూ, నా సంగతి తెలుసువాడికి అవసరమైతే అఘాయిత్యం చేయటానికి వెనుకాడను అన్నది రఘుపతమ్మ వెన్న ముద్దలు ముద్దలుగా తీసిగిన్నెలో వుంచుతున్నది,

తమ్ముడు విసరిఖాళీచేసి, వేళ్లునాక్కుని కాఫీతాగి త్రేనుస్తూ లేచాడు చేయికడుక్కోవాలి,

తల్లిఫ్యూడల్ ప్రభ్వి కొడుకు సోషలిస్టు వారిద్దరి మధ్య పెటకం బెట్టి నవ్వుతూ వెళ్లాడు సేతురామయ్య

బాగున్నది నందినీ ఆపకుండా అన్నిపుటలూ చదివాను, డ్రింక్ తాగటం గూడా మరిచాను అనిగ్లాసు బల్ల మీదుంచి వెళ్లింది సుజాత.

2

శాయి రఘునాధ్ చెవులో వినలేని వార్త వినబడింది. చెవులోకాచిన సీసం పోసినంతబాధ కలిగింది స్ట్రోక్ వచ్చేట్టు

న్నది పోయి ఆపేయాలి తననమ్మినబంటీ హెచ్ ఆర్ డీ ఆఫీసర్ ఉద్యోగాలిచ్చే పొజిషన్లో వున్నాడు, శాయిరఘునాథ్ సేతు రామయ్యకి కజిన్ ఔతాడు ఫస్టకజిన్ వాళ్ళతాతలు మూడు తరాల క్రితం, భూమి తగాయదాలో కోర్టుకెక్కి విడిపోయారు, రాకపోకలులేవు ఆయినారక్త దోషం వదలదు. ఉద్యోగానికి సెలెక్టుకాబోయే యువకుడు తనగర్భశత్రువు కొడుకు.

ఇంటర్వ్యూలు జరుగుతాయి రేపే శాయిరఘునాథ్ తన నమ్మినబంటును చూడవెళ్లాడు. నమ్మిన బంటు భూములు వేమూరులో వున్నాయి వాటి మీద ఐవేజు కలెక్ట్ చేసితెచ్చిబంటు చేతిలోపోస్తాడు శాయిరఘునాథ్ వేమూరులోనే శాయిరఘునాథ్ నివాసం కలెక్ట్ చేసుకోటానికి బంటుకి తీరికాలేదు, ఓపికాలేదు అందుకని బంటు అయినాడు డబ్బు అలా ఆడిస్తుంది.

ఆఫీసుకెళ్లాడు శాయిరఘునాథ్ కుర్చీనిండా సరిపోయి నాడు నూజివీడు రసాలు వెదురు బుట్టనిండా గడ్డిమధ్యవుంచి తెచ్చినది బల్లకిందవుంచాడు అవితనమామిడితో పులోనివి.

ఇవ్వాళ ఐవేజు అందజేసేటైమ్ కాదే అనుకున్నాడు బంటు.

ఊరకరారు మహాత్ములు పైగా పళ్లబుట్ట ఫలసాయం కాదు అని రానినవ్వునవ్వాడు బంటు.

రేపు ఇంటర్వ్యూలున్నాయి యెవరికి జాబ్ శాంక్ష నౌతుందో తెలిసింది అటువంటివి దాగవు ఇంటర్వ్యూ వేడుక ప్రొసీజర్ తెలుసు నువ్వు వాడికెట్లాయిస్తా ఇంకా అంతకన్న పేరుప్రఖ్యాతులు డిగ్రీసమర్థతా అర్హతలున్నవారున్నారు.

తెలివితేటలున్న వారు, వయసు తక్కువవారూ వున్నారు వారూ ఇంటర్వ్యూలో పాల్గొనబోతున్నారు శాయిరఘునాథ్ అనే జీడి గింజను వదిలించుకోవాలని చూస్తున్నాడు బంటు.

అవన్నీ నిజమేకావచ్చు వత్తిడిముందే వచ్చేసింది శిఫారిస్ అంతకు ముందేవరుగెత్తు కొచ్చింది సామాన్యులుగాదు వాడిపేరు పేర్కొన్నది పొలిటికల్‌ఫీల్డులోవున్న వారు ఈరోజుల్లో పొలిటీయన్సుతో ఢీకొనటం నిప్పుతో చెలగాటమే, నాస్నేహితుడు డియమ్ఓ అపొరపాటు చేసి, పదవికోల్పోయాడు శాసన సభ్యులేమీ పురుగులుగాదు. వారికీ తాహతూస్తోమతా వుంటాయి నామిత్రుడు హోదాలోకి పోతూనే కరప్షన్‌క్షాళనం మొదలెట్టాడు. సర్జన్ కాని ఆమె యిష్టమొచ్చినట్టు అపరేషన్లు చేస్తున్నదని రిపోర్టువ్రాశాడు హెల్త్‌సెంటర్స్ మందులు స్వంతానికి వాడుకుని, ఇంపేషంట్సు చేత మెడికల్ హాల్లోకొనిపిస్తున్నాడు హెల్తాఫీసర్ అని రిపోర్టు పంపాడు నాకువాడి తొందరపాటూ తెలివితక్కువా తెలియగానే వుచితంగా సలహా పారేశా. చూసీచూడనట్టూరుకో కొరివితో తలగోక్కోవోకు ఇది బ్రిహ్మోవర్తంగాదు, రాజ్యమేలేవాడికి బ్రిహ్మతత్త్వం తెలియదు, చెప్పినా అర్థంగాదు అంటే వాడేదో తాను అవినీతి రూపుమాపుతున్నాననే భ్రిమలోవుండి నాఅమూల్యమైనసలహా చెవిలోకి దూరనీయలేదు ఇపుడు లాబ్ బిర్కిస్తున్నాడు అదీ స్టేటస్ రకరకాల పరిశోధనలూ, పరీక్షలూ చేయచ్చుట అలాబ్‌లో నవ్వుతాడు. ముఖ్యంగా రక్తదోషం, యూరిన్‌లో దోషం వీక్‌హార్ట్, ట్రబుల్డ్ హార్ట్ తెలిసి పోతాయట గర్వంగా చెప్పాడు పోనాటి డిస్ట్రిక్ట్ మెడికలాఫీసర్. అని నవ్వాడు బంటు,

జీడీవరలకపోగా, భూమితగాయదాలనే అమ్ములపొది నుంచి. నేరాలు అనే అమ్ములు తీసి భీష్ముడర్జునుడి మీద విసిరి నట్టు విసిరాడు.

బాగా తెలుసుకుని నిర్ధయించుకో సంవత్సరానికి యాభై వేల ఆదాయం యిచ్చే భూమివపులు ఉంటావో వత్తిళ్ళకూ శిఫారిస్‌లకూ లొంగుతావో ఆభూమిని తల్లికిస్వాధీనమయేట్లు చేసింది నేనే నీతల్లి బావగారు దత్తువెళ్ళినాయన దత్తుయింటిపేరు కొలవి వారు, తనతమ్ముడు తెలివితక్కువగా అన్నీ అమ్మేసి స్నేహితుల చేతుల్లోపోసి, ప్రెస్ పెట్టీ, పత్రికాస్థాపించీ సినిమాలు తీయించీ అంతా కోల్పోయాడు అనీ, చివరి రోజులలో డబ్బును మంచినీళ్ళలాగా వాడి తానె తన తమ్ముని ఆదుకున్నాననీ లేకపోతే చేసిన అప్పులకి జైలులో వుండేవాడనీ, దావావేశాడు. మీఅమ్మకేమీ చెందేది లేదన్నాడు వాడి ఆట కట్టించిందినేనే. నీఒక్కడివేకొడుకువి ఐదోయేడు నీతండ్రి దిగులుపడిపోయాడు. హార్ట్‌డిసీజ్ వచ్చింది అమెరికావెళ్ళి ఓపెన్‌హార్ట్ సర్జరీచేయించుకు వచ్చాడు కాని దిగులట్లాగే వున్నది మూడు నెలలునాడంతే, నేనె వుళ్ళానీకాభూమిని నీకు చెందకుండా చేయగలను, అతగా యిదాలలో లోసుగులు నాకు బాగా తెలుసు తక్కింతిప్పావంటే నీచేతికి చిల్లుకానీ అందదు పెళ్ళికెదిగిన కూతురూ. చదువైపోయి పదేశం వెళ్ళాలని తహతహ లాడుతున్న కొడుకూ సుస్త్రీగావున్న ప్రియభార్యా యేమౌతారో ఆలోచించుకో అని అంటించాడు కాలిన జీడీగింజ.

తానెంత స్వాహా చేస్తున్నదీ కనుక్కోటం వీడితరమా అని మనసులోనే మీసం మెలేశాడు, శాయిరఘునాథ్.

బంటుది మ్మరపోయాడు. కొంతవ్యవహారం అసలు అర్థ మేగాలేదు తనతల్లి తనకేమీ చెప్పలేదు. భూమితగాయదా లసలే చెప్పలేదు.

అదాయానికి తిలోదకాలివ్వాలా వత్తిడి నెదిరించాలా? యోగ్యుడైన యువకునితో అయోగ్యుడవని చెప్పాలా? యేమి చేయాలి? తాను అన్యాయార్జితం చేయలేడు అశక్తుడు మీ మాంసలో వడ్డాడు బంటు,

చివరికి, పరేచూస్తా అంటున్నాడు ఘోస్
మోగింది బతికాసురా బాబూ అనుకుని, ఘోస్ అందుకున్నాడు హెచ్ అర్ డి,

జీడిగింజలే చేప్పటికి, బంటుకి దిటవు చిక్కింది. నవ్వు మొహంతో చూశాడు,

చూస్తానంటేగాదు, చేసిచూపించాలి మరెవరి నైనా సెలెక్టుచేసినా నేను కలగజేసుకోను అని ఛాయిస్ యిచ్చాడు. జీడీ వదిలిపోయిందని గుండెలమీద రాచుకున్నాడాఫీసర్.

చదివిన సుజాతనోటమాట లేక చూస్తూ వుండిపోయింది నండినిలేచివచ్చి వీపుతట్టి డ్రింక్ అందించింది.

అదికథోయ్. అని నవ్వింది.

యేగ్యతలుండీ నాతమ్ముడు మంచి ఉద్యోగానికెందుకు సెలెక్టుకాలేదో తెలిసింది నండినీ చెవులు కొరికే వాళ్లున్నారన్న మాట అని డ్రింక్‌తాగింది,

## 3

అపలే తలలో ట్యూమర్ పుట్టి, శలవూశాంక్షస్ కాక, వెళ్ళి రావటానికి డబ్బూలేక, లండస్ వెళ్లిరాలేక, అక్కడ ట్యూమర్ తీసేస్తారనీ, ఆవరేషన్‌కి చాలా అవుతుందని పూరుకుండి పోయాడు సి.ఇ, మానసికబాధ, శరీరబాధ హెవీవర్క్‌తో సతమత మౌతున్నాడు సి.ఇ లంఖణాల్లో మనుగుడుపులని పెద్దల్లుడు డబ్బు డిమాండ్ చేస్తూ, ప్రమోషన్ యిప్పించలేదని కచ్చతో తనకూతుర్ని యిరుకున పెట్టాడు భార్యా విజయ, డబ్బే అందబేయండి కూతురు యాతనలు చూడలేము పోనీడై వోర్సు తెప్పిద్దామన్నా సంతానం కలిగింది అని అల్లుని పక్షం మాట్లాడింది.

మరినేను శలవు శాంక్షస్ కాగానే లండస్ వెళ్ళిరావాలి, ఆడబ్బు వాడికిచ్చేయమనా చెప్తున్నావు పెళ్లినాడు అడిగినంతా యిచ్చాంగా నీవు షారెయిచ్చావ్వాలని చాలాకొంచ్చావు వాడిపక్ష మెందుకు మాటాడుతావసలు నీకూ వాడికీ యేమిటి సంబంధం? నీవు పుట్టినవూరనా? నీపుట్టి-టి వేపు వాడనా నువ్వు గదూ అసలీసంబంధం చూసింది? నేను తెచ్చినది నీకున్నచ్చ లేదు బి.పి గూడా వస్తున్న సి. ఇ అన్నాడు.

విజయ యెదుటినించి వెళ్ళిపోయింది ఇల్లుకుంపటిలాగా వున్నది రాత్రీపగలూ వడ ఫాన్లూకూలర్లూ యేమీ చల్లదనం యివ్వటం లేదు వాతావరణమే మారాలి చల్లబడాలి.

అసమయంలో సి ఇ అప్పుతనకొడుక్కి ఉద్యోగంయిప్పించమని అడుగుదామని వచ్చింది తమ్ముడూ మరదలూ మధ్య

సయోధ్యబాగా లేదని కనిపెట్టింది పెద్దమేనగోడల్ని తనకొడుక్కివ్వదనిలోపల గుబ్బుగా వున్నది తమ్ముడికి వరసగా అయిదు గురుకూతుళ్ల చివరిఅమ్మాయిచాలా యెరుపుచురుకైనపిల్ల అప్పుడేసోషయాలజీ యెమ్మేలో చేరింది యెవరితోనో తిరుగుతున్నదని తెలిసింది దాన్నన్నా తన కొడుక్కిచ్చి పెళ్ళిచేసి వంపేయమన్నది కానివధువు ఒప్పుకోలేదు.

బావ సైకియాటిస్టును కన్సల్ట్ చేయటం స్వయంగా చూశాను చేసుకోను అన్నాది,

సి ఇ తన అవ్వకు మాటివ్వలేదు, తమ్ముడిని సుముఖుడిని చేసుకుని పనిసెరవేర్చు కెళ్లాలని వుండిపోయింది సి ఇ అవుసరోజినమ్మ వంటావడ్డనా అందుకున్నది తమ్ముడుభోజనం చేస్తున్నప్పుడు మెల్లిగా మొదలెట్టింది.

విజయా అల్లుడూ అల్లుడూ ఒకయీడు వాళ్ళతమ్ముడూ ఒకవూరే ఒకబడిలోనే చదివారు మొగుడు పెళ్లాం ఆటబొమ్మలతో ఆడుకునేవాళ్లు విజయతరుచూ వాళ్లింటి కెళ్లేది ఒక్కోరోజు అక్కడేఅన్నం దిని నిద్రపోయి తెల్లారియింటికొచ్చేది నీకూ విజయకూవయస్సులో చాలా తేడావున్నది దాదాపు వదహారేళ్ల తేడా నువేకావాలని తక్కిన సంబంధాలు తోసి రాజుని, అమ్మా నాన్నా మొత్తుకున్నా వినక కట్నంగూడా వద్దని పెళ్లాడేశావు. దానికిలోకు వైనావు విజయయిప్పటికీ మిసమిసలాడుతూ పిల్లల్ని కనెనటే వయసుమళ్ల నట్టేకనిపిస్తుంది నువ్వు గమనించ లేదు గానీ తమ్ముడూ, అల్లుడు దానికే ఫోన్ చేస్తాడు దానికే పార్సు మెసేజ్ పంపుతాడు అంటేదాని ద్వారా తనకురావాల్సి నవి. నీవద్ద నుంచిరాబట్టాలని, భార్యను హింసిస్తున్నట్టు నాటక

మాడుతున్నాడు నీకూతురూ గట్టిదే నీవేపు వాదించలేదా. అలా పెటకం పెడుతూ తనకొడుక్కి తెలంగాణా జిల్లాల్లో అదిలాబాద్ అనేజిల్లాలో హెల్తాఫీసర్‌గా ఉద్యోగం వేయించాల చెప్పి వాగ్దానం తీసుకున్నది.

నీకు పొలిటికల్ ఫీల్డులో తెలిసివాళ్లున్నారు తమ్ముడూ నీమోనల్లుడు గిరీష్ యం డీ పాసైమంచిజాబ్ కోసం చూస్తున్నాడు పెళ్లిఅపాము డబ్బుతోనే వస్తున్నది కోడలు అవసరమైతే అడబ్బువాడదాము నాపాతనగలు వెంటతెచ్చాను. వాటిని రేపు అమ్మేద్దాము నువ్వే చూసి పెట్టాలావని ఆడబ్బా నీదగ్గరే వదిలివెళ్తా అన్నది మళ్లాసన్నని గొంతుతో పెటకంపాగించింది

నువ్వగమనించలేదుగానీతమ్ముడూ, ఆపెద్దల్లుడు నువ్వ కాంప్ వెళ్ళినప్పుడొచ్చి, నువ్వకాంప్ నించి రాకముందు వెళ్ళిపోతున్నాడు నామాటలు నమ్మక పోతే పూర్ణ వదుగు తెలుస్తుంది అల్లుని చేతికీలు బొమ్మ విజయ చిన్ననాటి బంధం గదూ అని రుచికరమైన భోజనం తినిపించింది అప్పసరోజినమ్మ

మరదల్ని ప్రేమగా దయగా చూసింది.

నాతమ్ముడికి విచక్షణ జ్ఞానం తక్కువ నువ్వు వోర్పిపట్టి వాడి చేత నేర్పుగా పని చేయించాలి విజయా. కూతురు కాపరం సుఖ్యంవిచ్ఛిత్తికారాదు డబ్బు శాశ్వతమా మరోత్తెను మరిగాడేమో దాన్ని యింటికి తెస్తాడేమో వెళ్లగొడ్తాడేమో మనకు మారుమనువు ఆచారం లేదు. అన్న అనునయంగా

ఓపక్షముండి పని నెరవేర్చుకుని అప్పుసరోజినమ్మ వెళ్ళి పోయింది సి,ఇ కి సమర్ధుడని శలవు శాంక్షనైంది ఎక్‌టెన్‌షన్ గూడా శాంక్షనైంది ఆర్డర్సు అందాయి కాని సిఇ లండన్ వెళ్లలేదు ఉద్యోగనిర్వహణే గౌరవం అనుకున్నాడు పబ్లిక్ లైఫ్‌లో తనకెంతో గౌరవమర్యాదలున్నాయి లంచం పట్టడని పేరు పడ్డాడు సి ఇ. లండన్ వెళ్లిరావాలనే ఆలోచిస్తున్నాడు.

కాంప్ వెళ్ళినప్పుడు ఆత్మరక్షణకోసం రివాల్వర్ లైసెన్సు తెచ్చుకుని కొనుకున్నాడు నక్సల్ట్సని యెదుర్కోవాల్సి వస్తున్నది నక్సలున్న దాక్కుని వుండేజిల్లాలు కాంప్ వెళ్లాల్సి వస్తున్నది.

మంచి క్వార్టర్సు అందమైన మెట్లు కొత్తయిల్లు అన్నీ కొత్తవి ఆనాడు తోటి ఉద్యోగులూ మిత్రులూ వచ్చి సి ఇ పుట్టినరోజని పార్టీజరిపారు కాక్‌టెయిల్ పార్టీ చల్లగసోడాలు ఛిప్సు,

విందుముగిసి అంతా తొమ్మిదిన్నరకి వెళ్లిపోయారు నైట్ గౌన్‌తో మెట్లు దిగుతున్నాడు సి.ఇ.

భార్య విజయ హాలులోతివాసీ మీద నిలబడి అడిగింది.

డ్రాఫ్టుపంపారా? అమ్మాయి మళ్లాఫోన్ చేసింది అల్లుడు జాలిగా అడిగాడు నిన్నడ్రాఫ్టు పంపుతానని అంటిదే మాటిచ్చారు అల్లుడు అరెస్ట్ కాక ముందు పంపరా? అంటున్నది. అతని తేపు చూస్తున్నాది.

ముప్పైయెనిమిదేళ్ళ విజయ పాలికేళ్ళదానల్లేవున్నది మోడరన్ వుమన్‌లాగా వున్నది మిసమిసలాడుతున్నాది లైట్ల వెలుతురులో అప్సరలాగా వున్నది.

నీకూవాడికీ యెన్నాళ్ళనించీ సంబంధం? అన్నా నిల బడిపోయాడు సిఇ.

నివ్వెరపోయింది విజయ మీఅప్ప సరోజినమ్మ నామీద బాగాచాడీలు చెప్పి పెటకం పెట్టి వెళ్ళినట్టున్నారే. అన్నాది.

నాఅప్పసంగతి నీ కెందుకూ నీ సంగతి చెప్పు అని రివాల్వర్‌తీశాడు గురిపెట్టాడు చెప్పు అన్నాడు.

విజయ వెలవెలబోయింది కాని కదలలేదు పేల్చాడు ఇటూ అటూ పరుగెత్తింది మర్రెండుసార్లు పేల్చాడు గురితప్ప లేదు. పడిపోయింది.

రివాల్వర్ పేలుడువిని వాచ్‌మన్ ప్యూన్ పరుగెత్తుకొని లోపలికొచ్చారు ప్యూన్ ఫోన్‌చేశాడు డాక్టరుకి అర్జంట్ సార్ అన్నాడు వాచ్‌మెన్ తన భార్యని పిలుచుకొచ్చాడు,

దానికి భయం వేసింది నీళ్లుచల్లనా? అని అడిగింది.

సి ఇ మేడ మెట్లెక్కి పైకిపోయి తన గదిలోకి పోయి తలుపేసుకోటం ముగ్గురూ చూశారు.

దీపాలు యెర్రగా వెలిగాయి.

ప్యూన్ ఫోన్ మళ్లా అందుకుని, పోలీస్‌స్టేషనికి హాస్టల్సు లో వున్న ఇద్దరు పిల్లలకీ ఫోన్‌చేశాడు అల్లుడికీ కూతురికీ ఫోన్ చేశాడు,

లోపలికెళ్ళి గ్లాసుతో నీళ్లు తెచ్చి చల్లి తలఒడిలోపెట్టు కున్నది వాచ్‌మన్ భార్యా గౌరి,

అమ్మా! తల్లీ! యేం జరిగింది అన్నాడు.

కళ్లు విప్పగలిగింది విజయ తనయీాడుదే గౌరి ముఖం కంటబడింది కళ్లు తిప్పి చూసింది.

యాభై యేళ్ళ వాచ్‌మన్ నిలబడి చూస్తున్నాడు. నలభై యేళ్ల పూస్ ముఖం వివర్ణమైకనిపించింది.

ముగ్గుర్ని చూసింది.

నా ఆడపడుచు వచ్చి పెటకం పెట్టివెళ్ళింది అని తలవాల్చింది. రక్తంతో జాకట్టు యెర్రబడింది,

][•][